COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 07 డిసెంబర్, 2022.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు నిర్ణయం ఉపసంహరించుకొని అందరినీ రెగ్యులరైజ్ చేయాలి.

పదేళ్ళ లోపు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను సర్వీస్ నుండి తొలగించడంలేదన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటన మోసపూరితమైందని మరోసారి రుజువైంది. 'ముఖ్యమంత్రి ఆగ్రహించారు. ఎవర్నీ తొలగించమని' భరోసా ఇచ్చిన మరుక్షణమే ఇది తాత్కాలికమేనని ప్రభుత్వ జివోలే స్పష్టం చేస్తున్నాయి. కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం తక్షణం ఆ జీవోను ఉపసంహరించాలని, అందరినీ రెగ్యులరైజ్ చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం విధానాన్ని అమలు చేస్తామని 2019 ఎన్నికల్లో వాగ్దానం చేసిన వైసిపి ఇప్పుడు యూటర్న్ తీసుకుని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు వేయాలనుకోవడం దారుణం.

పదేళ్ల లోపు సర్వీస్ గల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలని నవంబర్ 28న ఒక సర్క్యులర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని ఈ నెల 4న మీడియాలో వార్త వచ్చింది. ఉద్యోగుల్లో వ్యతిరేకత రావడంతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అది కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల జరిగిందని, ముఖ్య మంత్రి ఆగ్రహించారంటు ఎవరి ఉద్యోగాలు తొలగించబోమని 5న మీడియాకు వివరణ ఇచ్చారు. అంతేగాక 6న జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల సమావేశం లోనూ నమ్మబలికారు. కానీ 5వ తేదీన అదే డైరెక్టరేట్ ఆఫ్ అకౌంట్స్ శాఖ నుంచి పాత ఉత్తర్వులను ప్రస్తుతానికి నిలిపివేస్తున్నామని ఇది కొంతకాలం మాత్రమేనని ఉత్తర్వులు జారీ చేసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై కత్తి వేలాడదీశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై ఇటువంటి కక్షపూరిత విధానాన్ని ప్రభుత్వం విడనాడాలని, తన ఎన్నికల హామీ మేరకు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్ని రెగ్యులర్ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి